

## ఆపరేషన్ లేకుండా చికిత్స

- ఈ రోజున ఈ వ్యాధిని ఆపరేషన్ లేకుండా లేసర్ చికిత్స ద్వారా సులువుగా నయం చేయవచ్చు.
- లేసర్ చికిత్స అనేది ఒక మహత్తరమైనటువంటి పరిష్కారం. లేసర్ చికిత్సలో కత్తిగాటు గానీ, ఒక్క కుట్టు గాని పడదు.
- ఈ విధానం మొత్తం సూది రంధ్రం ద్వారా పూర్తి అవుతుంది. పెద్ద ఆపరేషన్‌లకు లాగా స్పైనల్ అనెస్థీషియా లేదా జనరల్ అనెస్థీషియా అవసరం లేదు. మొత్తం ఆపరేషన్ స్థానిక (లోకల్) అనెస్థీషియాలో జరుగుతుంది.
- ఆపరేషన్ అయిన వెంటనే ఆపరేషన్ టేబుల్‌పై నుండి దిగి నడవడం మొదలు పెట్టవచ్చు. వెంటనే ఇంటికి వెళ్ళిపోవచ్చు.
- వేరే ఊరినుంచి వచ్చినవారు అదేరోజు వారి ఊరికి వెళ్ళిపోవచ్చు. తెల్లవారి నుండి మెట్లు ఎక్కడం దిగడం దగ్గరనుంచీ అన్నిపనులు మామూలుగా చేసుకోవచ్చు.



- పెద్ద ఆపరేషన్‌ల లాగా గాట్లు మరియు కుట్లు వుండవు కాబట్టి గాయాలు మానకపోవడం లేదా కుట్లు చీము పట్టడం వంటి దుష్ప్రభావాలు కనిపించవు.
- ఆపరేషన్ అయిన ప్రాంతంలో ఒకటి నుండి రెండు వారాలు నొప్పులు ఉండవచ్చు.
- కేవలం మాత్రలు తీసుకోవడం ద్వారా ఉపశమనం కలుగుతుంది.
- ఒక్కరోజు కూడా పడక విశ్రాంతి తీసుకోవలసిన అవసరం ఉండదు. సూది రంధ్రం ద్వారా ఆపరేషన్ పూర్తి చేయడం వల్ల ఎటువంటి మచ్చలు వుండవు. కాస్మెటిక్‌గా కూడా ఫలితాలు చాలా బాగుంటాయి.
- ఆపరేషన్ అయిన కొద్ది రోజుల తరువాత ఫాలోఅప్‌కు రావాలసి వుంటుంది. ఆ సమయంలో ఆపరేషన్ సమర్ధవంతంగా జరిగినది అని నిర్ధారించుకొనుటకు కలర్ డాప్లర్ స్కాన్ ద్వారా తనిఖీ చేయబడుతుంది..

## ఈ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు

- ఈ వ్యాధిని నివారించడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఒక మంచి ఉపాయం.
- ఊబకాయం రాకుండా చూసుకోవడం, ఎక్కువగా నిలబడి పనిచేయవలసిన వారు కుదింపు మేజోళ్ళు (కంప్రెషన్ స్టాకింగ్స్) వాడడం వల్ల ఈ వ్యాధి రాకుండా నివారించవచ్చు.
- వేరికోస్ వెయిన్స్ తొలిదశలోనే, అనగా ఉబ్బిన రక్తనాళములు కనబడినప్పుడు గాని లేదా కాళ్ళ వాపులు, నొప్పులు మొదలవగానే వైద్యం చేయించుకోవడం ఉత్తమం. ఒకసారి చర్మంపై మచ్చలు పడితే అవి శాశ్వతంగా ఉండిపోతాయి.

**వేరికోస్ వెయిన్స్ వ్యాధికి లేసర్ ట్రీట్‌మెంట్ ఒక సంపూర్ణమైన పరిష్కారం**

a concept by: KAMALASANA - 81253 99324

**సమాచారం మరియు డాక్టర్‌ని కలుసుకునే సమయం కొరకు దయచేసి +91 9666 888 693 ఫోన్ చేయండి**


DR. CHALAPATHI RAO's
IR Centre
INTERVENTIONAL RADIOLOGY & BEYOND

Dr. M.V. Chalapathi Rao M.D., Radiology
Fellow Vascular & Neuro Interventional Radiology
Senior Interventional Radiologist

ఫోకస్ డయగ్నోస్టిక్స్
మోడల్ హౌస్ ప్రక్కవీధి, సాయిబాబా గుడి దగ్గర,
పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082.
E-mail: contact@drchalapathirao.com
www.drchalapathirao.com


# వేరికోస్ వెయిన్స్‌కు
## ఆపరేషన్ లేకుండా లేసర్‌తో చికిత్స






DR. CHALAPATHI RAO's
IR Centre
INTERVENTIONAL RADIOLOGY & BEYOND










Before After Before After

## వేరికోస్ వెయిన్స్ అనగా ఏమిటి?

## వాటి లక్షణాలు ఎలా వుంటాయి?

వేరికోస్ వెయిన్స్ అనేది ఒక సర్వ సాధారణంగా కనిపించే వ్యాధి. 15-20% మంది జనాభా ఈ వ్యాధితో బాధపడుతూ ఉంటారు. కాలి పైన సిరలు ఉబ్బి మెలికలు తిరిగి అందవికారంగా కనపడుతూ వుంటాయి. వీటిని ఉపేక్షిస్తే కాళ్ళ వాపులు రావడం, చర్మంపై మచ్చలు రావడం, చర్మం మందమవడం, దురదలు రావటం మరియు పుండు పడడం జరుగుతుంది. ఈ పుండు విపరీతమైన సలుపు, పోటు పెడుతుంది మరియు మానకుండా ఉండిపోతుంది.

కాళ్ళ నుండి చెడు రక్తం వెనక్కు తీసుకుని వెళ్లే రక్తనాళాలను సిరలు అంటారు. కాళ్ళ నుండి చెడు రక్తం వెనక్కు గుండెకు వెళ్ళాలంటే భూమ్యాకర్షణ శక్తికి వ్యతిరేకంగా ప్రవహించాల్సి వస్తుంది. ఈ క్రమంలో సహాయపడటానికి సిరలలో ఒకే వైపు తెరుచుకొనే కవాటాలు వుంటాయి. ఇవి సరిగ్గా పనిచేస్తున్నంత వరకు ఎటువంటి ఆటంకం లేకుండా రక్త ప్రసారణ జరిగిపోతుంది. ఏదయినా కారణంగా ఈ ఒకేవైపు తెరుచుకునే కవాటాలు దెబ్బతిన్నచో చెడు రక్తం వెనక్కు వెళ్ళకుండా కాళ్ళలోని సిరలలో పేరుకుని ఉండిపోవటం జరుగుతుంది. దీనివల్ల సిరలు ఉబ్బడం మొదలౌతాయి.

కొంతకాలం తరువాత అవి చిట్లి రక్తం బయటకు రావడం జరుగుతుంది. కొన్నిసార్లు రక్తం బయటకు పిచికారిలాగా పోయే ప్రమాదం ఉంటుంది. కానీ సాధారణంగా బయటకు వచ్చిన రక్తం చర్మంలో పేరుకొనడం జరుగుతుంది. దీనివలన కాళ్ళ వాపులు రావటం, చర్మంపై నల్ల మచ్చలు రావడం, దురదలు రావడం మరియు పుండు పడడం జరుగుతుంది. దీనివలన కొన్నిసార్లు రాత్రిళ్ళు కాళ్ళ కండరాలకు క్రాంప్స్ రావడం కూడ జరుగుతుంది.

## వేరికోస్ వెయిన్స్ రావటానికి గల కారణాలు:



**వయస్సు:** ఈ వ్యాధి సాధారణంగా 20 సంవత్సరాల పైబడిన వారి నుంచి కనబడుతుంది. మరియు వయసు పెరుగుతున్న కొద్ది ఇంకా ఎక్కువ శాతం జనాభాలో కనబడుతుంది.

**లింగం:** ఈ వ్యాధి స్త్రీలలో ఎక్కువగా చూస్తూ వుంటాము. గర్భిణి సమయంలో హార్మోన్‌ల ప్రభావం వల్ల కాళ్ళలోని సిరలు వుబ్బడము జరుగుతుంది. అది కాలక్రమేణా వేరికోస్ వెయిన్స్ వ్యాధికి దారి తీస్తుంది.

**ఊబకాయం:** ఊబకాయం వున్నవారిలో కూడా ఈ వ్యాధి ఎక్కువగా కనబడుతూ వుంటుంది.

**ఎక్కువగా నిల్చుని చేసే వృత్తి:** వృత్తిరీత్యా రోజూ గంటల తరబడి నిలబడి పనిచేసేవారిలో, ఉదాహరణకు ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు, బస్సు కండక్టర్లు, చిన్న దుకాణదారులు మొదలైన వారిలో ఎక్కువగా కనబడుతూ వుంటాయి.

**కుటుంబ చరిత్ర:** తల్లిదండ్రులకు ఈ వ్యాధి ఉంటే పిల్లలలో వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. కానీ చాలమందిలో ఈ వ్యాధి ఎందుకు వస్తుందో కారణం చెప్పలేము.

## వేరికోస్ వెయిన్స్‌ని నిర్ధారించు పరీక్షలు:

మీకు వేరికోస్ వెయిన్స్ ఉన్నవో లేదో నిర్ధారించడానికి మీ డాక్టర్ మీరు నిలబడి ఉండగా మీ కాళ్ళను పరీక్షిస్తారు. అవసరమయితే రోగ నిర్ధారణకు కలర్ డాప్లర్ పరీక్ష చేస్తారు. ఈ పరీక్ష ద్వారా కాలిలోని సిరలలో ఉండే ఒకవైపు తెరుచుకొనే కవాటాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో పరీక్షిస్తారు మరియు ఏఏ ప్రదేశాలలో వైద్యం అవసరపడుతుందో నిర్ధారించుకొంటారు.

## నేను వేరికోస్ వెయిన్స్ వ్యాధినుండి కోలుకోగలనా?

వేరికోస్ వెయిన్స్ వ్యాధిని సమర్ధవంతంగా నయం చేయవచ్చు. లేసర్ శక్తిద్వారా సృష్టించబడిన వేడిని ఉపయోగించి లోపభూయిష్టమైన సిరలను మూసి వేయటం జరుగుతుంది. వెంటనే రక్తం ఆరోగ్యవంతమైన సిరలకు మళ్ళించబడుతుంది. దీని వలన లోపభూయిష్టమైన సిరలలో రక్తం పేరుకుని ఉండడం నివారించవచ్చు.

## ఈ చికిత్స ఏ విధంగా చేయబడుతుంది?

ఈ ప్రక్రియ ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఇంటర్‌వెన్షనల్ రేడియోలజిస్ట్‌చే చేయబడుతుంది. అల్ట్రాసౌండ్ పరికరం సహాయంతో చర్మంలోపల లోపభూయిష్టమైన సిరలలోకి సూది రంధ్రం ద్వారా లేసర్ ఫైబర్ ప్రవేశపెట్టడం జరుగుతుంది. లేసర్ శక్తి ద్వారా సృష్టించబడిన వేడిని ఉపయోగించి లోపభూయిష్టమైన సిరలు మూసి వేయబడతాయి. మొత్తం ప్రక్రియ స్థానిక (లోకల్) అనెస్థీసియాలో జరుగుతుంది. అందువలన ఆపరేషన్ అయిన వెంటనే నడవడం మొదలు పెట్టవచ్చు.